## మొదటి పేజి తరువాయి

# విశాఖ రైల్వేజోన్ కార్యకలాపాలు త్వరలో ప్రారంభం

ఢిల్లీ, మార్చి 18 : విశాఖపట్నం రైల్వేజోన్ కార్యకలాపాలు త్వరలో ప్రారంభమవుతాయని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ స్పష్టం చేశారు. ఈరోజు(బుధవారం) లోక్‌సభలో ఆయన మాట్లాడారు. వైజాగ్‌లోని ముడసర్లోవ వద్ద 52.2 ఎకరాల భూమిని ఆగస్టు 2024లో ఏపీ ప్రభుత్వం రైల్వేశాఖకు అప్పగించిందని ప్రస్తావించారు. సౌత్ కోస్ట్ రైల్వేజోన్ ప్రధాన కార్యాలయ భవన నిర్మాణానికి రూ.106.89 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. 2025 జనవరిలో ఈ జోన్‌కు శంకుస్థాపన జరిగిందని.. ప్రస్తుతం ప్రధాన కార్యాలయ భవన పునాది పనులు పూర్తి అయ్యాయని తెలిపారు. జోన్ కార్యకలాపాలు ప్రారంభించేందుకు ఎవీ=ణూా భవనం 'ది డెక్' సిద్ధమైందని అన్నారు. త్వరలోనే అక్కడి నుంచే పాలన జరుగుతుందని చెప్పుకొచ్చారు.

### ఉన్నతాధికారుల నియామకం..

రైల్వేజోన్ కోసం జనరల్ మేనేజర్, ఇతర ఉన్నతాధికారుల నియామకం పూర్తి చేస్తామని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు. 2009-2014 మధ్య సగటున రూ. 886 కోట్లు ఉంటే, 2025- 26లో ఆంధ్రప్రదేశ్‌కు రికార్డు స్థాయిలో రూ.9,417 కోట్ల కేటాయింపులు జరిగాయని స్పష్టం చేశారు. గతంతో పోలిస్తే రైల్వేట్రాక్ నిర్మాణ వేగం రెట్టింపు అయిందని వివరించారు. ప్రతి ఏటా సగటున 143 కిలోమీటర్ల మేర కొత్త ట్రాక్ పనులు జరుగుతున్నాయని వెల్లడించారు. ఎర్రుపాలెం - అమరావతి - నంబూరు కొత్త రైల్వేలైన్ (57 కిలోమీటర్ల) కోసం రూ. 2047 కోట్లు మంజూరు చేశామని తెలిపారు. ప్రస్తుతం భూసేకరణ ప్రక్రియ ప్రారంభమైందన్నారు. ఏపీలో ప్రస్తుతం రూ. 70,232 కోట్ల విలువైన 39 రైల్వే ప్రాజెక్టులు (కొత్త లైన్లు, డబ్లింగ్) పనులు కొనసాగుతున్నాయని చెప్పుకొచ్చారు. విజయవాడ - గూడూరు మూడవ రైల్వేలైన్, గుంతకల్ - గుంటూరు డబ్లింగ్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వివరించారు.

# ఇకపై ఆ ఇంక్రిమెంట్ రద్దు.. టీజీఎస్‌ఆర్టీసీ కీలక నిర్ణయం

ఆర్టీసీ బోర్డు తీర్మానం ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంస్థ వెల్లడించింది. ఇకపై ఉద్యోగులు, వారి జీవిత భాగస్వామి.. ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్ చేయించుకున్నా ఈ ప్రత్యేక ఇంక్రిమెంట్ ఇవ్వబోమని యాజమాన్యం స్పష్టం చేసింది. ఈ మేరకు టీజీఎస్‌ఆర్టీసీ సర్క్యులర్ జారీ చేసింది. ఫ్యామిలీ ప్లానింగ్ స్కీం కింద స్పెషల్ క్యాజువల్ లీవ్ మాత్రమే కొనసాగుతుందని తెలిపింది. ఆర్టీసీ యాజమాన్యం తీసుకున్న ఈ నిర్ణయాన్ని కార్మిక సంఘాలు తీవ్రంగా ఖండించాయి.

# గిరిజనుల అస్థిత్వాన్ని దెబ్బతీస్తున్నారు

ఆదివాసీల హక్కులను హరిస్తోందని ఆమె ఆరోపించారు. ఆదివాసీల హక్కులు, అభివృద్ధి, స్వాభిమానాన్ని కాపాడటం కోసం ఆందోళనకు కాంగ్రెస్ సిద్ధమని స్పష్టం చేశారు. న్యూఢిల్లీలోని ఇందిరా భవన్‌లో లోక్ సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ, ఆదివాసి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు విక్రాంత్ భూరియా అధ్వర్యంలో బుధవారం ఏఐసీసీ ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ సమావేశంలో మంత్రి సీతక్క పాల్గొని ప్రసంగించారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ, ఆదివాసీలు ఈ దేశానికి మూలవాసులని, వారి జీవన విధానం, సంస్కృతి, సంప్రదాయాలు దేశ సంపదలో అంతర్భాగమని పేర్కొన్నారు. అందుకే తొలి ప్రధాని నెహ్రూ హయం నుంచి మన్మోహన్ సింగ్ వరకు ఆదివాసీ గిరిజనుల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వాలు పాటు పడ్డాయని గుర్తు చేశారు. కాని బీజేపీ పాలనలో అడవి బిడ్డల భూములు, అటవీ వనరులు, జీవనాధారాన్ని కోల్పోయే పరిస్థితులు రావడం అత్యంత ఆందోళనకరమన్నారు. ప్రస్తుతం మైనింగ్ కార్యకాలపాల కోసం అడవులను పర్యవరణాన్ని ధ్వంసం చేస్తున్నారని ఆరోపించారు. ఆదివాసీ గిరిజన ప్రాంతాలను వనరుల నిల్వలుగా మాత్రమే చూస్తూ, కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆమె ఆరోపించారు.

### అస్థిత్వాన్ని దెబ్బతీసే ప్రయత్నాలు

అదేవిధంగా, గిరిజనుల సంప్రదాయాలు, సంస్కృతి, వేష భాషలను, ప్రత్యేక గుర్తింపును దెబ్బతీసే విధంగా విధానాలు అమలు చేస్తున్నారని మంత్రి సీతక్క అన్నారు. గిరిజనులను వనవాసులుగా పేర్కొంటూ వారి అస్థిత్వాన్ని దెబ్బతీసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆమె విమర్శించారు. గ్రామ సభల ఆమోదం లేకుండా ఎలాంటి భూసేకరణలు, ప్రాజెక్టులు చేపట్టకూడదని మంత్రి స్పష్టం చేశారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పని చేస్తూ గిరిజనుల సంక్షేమాన్ని ప్రాధాన్యతగా తీసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎంపీ బలరాం నాయక్, ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్, అన్ని రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొని ఆదివాసీ గిరిజన సమస్యలు, అభివృద్ధి అవకాశాలపై చర్చించారు. ఆయా వర్గాల హక్కుల పరిరక్షణ కోసం చేపట్టాల్సిన కార్యచరణ రూపొందించారు.

# దేశ నలుమూలలా శ్రీవారి వైభవం - ముంబయి ఆలయానికి రూ.5.12 కోట్లతో స్వర్ణ కవచాలు

ఈ మేరకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పాలకమండలి రంగంలోకి దిగింది. ముంబయిలో ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న శ్రీవారికి రూ.5.12 కోట్లతో స్వర్ణ కవచాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఇతర రాష్ట్రాల్లో సైతం స్థలాల సేకరణ పూర్తి చేసి, ఆలయ నిర్మాణాలకు వేగంగా అడుగులు వేస్తోంది. ఈ బృహత్తర ప్రాజెక్టులకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. ముంబయి శ్రీవారికి స్వర్ణ కవచాలు : మహారాష్ట్రలోని నవీ ముంబయి (ఉల్వే ప్రాంతం)లో పది ఎకరాల్లో శ్రీవారి ఆలయాన్ని నిర్మిస్తున్నారు. రేమండ్ గ్రూప్ చైర్మన్ గౌతమ్ సింఘానియా రూ.100 కోట్ల భారీ విరాళంతో దీన్ని కట్టిస్తున్నారు. ఇప్పటికే రూ.75 కోట్లతో 80 శాతానికి పైగా పనులు పూర్తయ్యాయి. ఈ ఏడాది జూన్ నెలలో ఈ ఆలయాన్ని ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ గుడిలోని మూలవిరాట్టుతో పాటు, ఉప ఆలయాల్లోని దేవతామూర్తులకు స్వర్ణ కవచాలు వేయాలని టీటీడీ నిర్ణయించింది. దీనికోసం మొత్తం రూ.5.12 కోట్లను మంజూరు చేసింది. మెటీరియల్ కోసం రూ.4.90 కోట్లు, తయారీ కూలీ కింద రూ.22 లక్షలు ఖర్చు చేయనున్నారు. టీటీడీ ఖజానా నుంచి 3 కిలోల 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం, 125 కిలోల రాగి రేకులను ఈ కవచాల తయారీకి వినియోగించనున్నారు. దేశవ్యాప్తంగా కొత్త ఆలయాలు ఇవే : వివిధ రాష్ట్రాల్లో కొత్త ఆలయాల నిర్మాణానికి టీటీడీ ప్రతిపాదనలు ఆమోదించింది. టీటీడీ చైర్మన్ లేఖ రాయడంతో బీహార్ ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. పట్నా జిల్లా మోకమాలో 10.11 ఎకరాల భూమిని 99 ఏళ్ల పాటు, ఏడాదికి కేవలం రూపాయి నామమాత్రపు లీజుతో ఇచ్చేందుకు అంగీకరించింది. తమిళనాడు రాష్ట్రం కోయంబత్తూరులో ఓ ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ 19.62 ఎకరాల స్థలాన్ని విరాళంగా ఇచ్చింది. త్వరలో దీన్ని టీటీడీ తన పేరిట రిజిస్ట్రేషన్ చేసుకోనుంది. కర్ణాటక రాష్ట్రం బెలగావి జిల్లా కోలికొప్ప గ్రామంలో స్థానిక రెడ్డి సంఘం 7 ఎకరాల భూమిని ఇచ్చేందుకు ముందుకొచ్చింది. శ్రీవాణి ట్రస్ట్ నిధులతో ఇక్కడ టీటీడీ ఆలయం నిర్మిస్తుంది. అసోం రాష్ట్రం కామరూప్ జిల్లాలోని అమెరిగోగ్ గ్రామంలో 10.32 ఎకరాల స్థలాన్ని అక్కడి ప్రభుత్వం రూ.28 లక్షలకు టీటీడీకి విక్రయించింది. ఇక్కడ దాతల విరాళాలతో గుడి కట్టనున్నారు. తిరుమలలో పర్యావరణం కోసం : మరోవైపు తిరుమలలో పర్యావరణాన్ని కాపాడేందుకు బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. కొండపై టెట్రా ప్యాక్‌లు, మెటల్ క్యాన్ల చెత్తను అరికట్టేందుకు హైదరాబాద్‌కు చెందిన 'రీసైకిల్' అనే సంస్థతో ఒప్పందం చేసుకుంది. 'డిపాజిట్ రిఫండ్ స్కీమ్' కింద తిరుమలలోని 28 ప్రాంతాల్లో మొత్తం 50 చోట్ల 'రివర్స్ వెండింగ్ మెషీన్ల'ను ఆ సంస్థ ఉచితంగా ఏర్పాటు చేయనుంది. భక్తులు వాడిన ఖాళీ క్యాన్లు, అట్టపెట్టెలను ఈ మెషీన్లలో వేస్తే, వారికి కొంత డబ్బు (రిఫండ్) తిరిగి వస్తుంది. దీనివల్ల తిరుమల వీధుల్లో చెత్తాచెదారం వేయడం తగ్గుతుందని అధికారులు భావిస్తున్నారు. "అన్ని రాష్ట్రాల రాజధానుల్లో వెంకటేశ్వర స్వామి ఆలయాల నిర్మాణానికి ఉచితంగా స్థలం కేటాయించాలని కోరుతూ ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు లేఖలు రాశాం. మా విజ్ఞప్తికి ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు చాలా సానుకూలంగా స్పందించి భూములు ఇచ్చేందుకు ముందుకొచ్చారు. ఈ పురోగతితో ఇటీవల జరిగిన టీటీడీ బోర్డు సమావేశంలో వాటికి సంబంధించిన ప్రతిపాదనలను అధికారికంగా ఆమోదించాం

# మూసీ ప్రాజెక్టు రూ.1.5 లక్షల కోట్ల స్కామ్: కేటీఆర్



ప్రభుత్వ వైఖరిలో పారదర్శకత లేదని నిరసిస్తూ కేటీఆర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సభ నుంచి వాకౌట్ చేశారు. ప్రశ్నోత్తరాల సమయంలో కేటీఆర్ మాట్లాడుతూ.. మూసీ నది పునరుజ్జీవనానికి తమ పార్టీ వ్యతిరేకం కాదని, కానీ ప్రాజెక్టు పేరుతో జరుగుతున్న భారీ దోపిడీని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు. ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) సిద్ధమైతే, దానిని ప్రభుత్వం వెంటనే బయటపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. డీపీఆర్ లేకుండానే వేల ఇళ్ల కూల్చివేతకు, భూసేకరణకు ఎలా సిద్ధమవుతారని ప్రభుత్వాన్ని నిలదీశారు. కేటీఆర్ ఆరోపణలను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు తీవ్రంగా ఖండించారు. ప్రాజెక్టుపై ఎలాంటి దాపరికం లేదని, కేటీఆర్ ఆరోపణలు నిరాధారమని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. ప్రాజెక్టు మొదటి దశకు సంబంధించిన డీపీఆర్ పూర్తయిందని, దాని అంచనా వ్యయం రూ.6,500 కోట్ల నుంచి రూ.7,000 కోట్ల వరకు ఉంటుందని వెల్లడించారు. ఈ ప్రాజెక్టు వల్ల 1,435 నిర్మాణాలు ప్రభావితం అవుతాయని, తుది గణన జరుగుతోందని తెలిపారు. బఫర్ జోన్‌లో ఉన్న వారికి బదిలీ చేయగల అభివృద్ధి హక్కులు (టీడీఆర్) ఇస్తామని, భూసేకరణ, పునరావాసం 2013 చట్టం ప్రకారమే జరుగుతుందని హామీ ఇచ్చారు. అయితే, ప్రభుత్వ వాదనను కేటీఆర్ తోసిపుచ్చారు. ముఖ్యమంత్రి బహిరంగ సభల్లో రూ.1.5 లక్షల కోట్ల ప్రాజెక్టు అంటుంటే, సభలో మంత్రులు కేవలం రూ.7,000 కోట్లు అని చెప్పడంలోనే వైరుధ్యం కనిపిస్తోందని విమర్శించారు. ప్రభుత్వ గెజిట్ ప్రకారం 10,000 ఇళ్లు కూల్చివేస్తారని, 3,260 ఎకరాల భూమిని సేకరించనున్నారని పేర్కొన్నారు. సింగపూర్, పాకిస్థాన్ వంటి దేశాల్లో నిషేధానికి గురైన 'మెయిన్ హార్ట్' అనే కంపెనీకి డీపీఆర్ బాధ్యతలు ఎలా అప్పగించారని ఆయన ప్రశ్నించారు. 18 నెలలు పట్టే డీపీఆర్‌ను రెండు నెలల్లోనే ఎలా పూర్తి చేశారని అనుమానం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వద్ద నిధులు లేవని, స్పష్టమైన ప్రణాళిక కూడా లేదని, ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ నుంచి ఎలాంటి రుణం మంజూరు కాలేదని కేటీఆర్ ఆరోపించారు. ప్రభుత్వ సమాధానంతో సంతృప్తి చెందని ఆయన, పారదర్శకత పాటించడం లేదని ఆరోపిస్తూ సభ నుంచి వాకౌట్ చేశారు.

# పోలవరం నిర్వాసితులతో సీఎం చంద్రబాబు సమావేశం రూ.226 కోట్ల చెక్కు అందజేత

## మొదటి పేజి తరువాయి



పోలవరం ప్రాజెక్టు రాష్ట్రానికి జీవనాడి అని నదులు అనుసంధానం జరిగితే రాష్ట్రవ్యాప్తంగా ప్రయోజనం కలుగుతుందని సీఎం చంద్రబాబు తెలిపారు. రంపచోడవరం నియోజకవర్గం కేంద్రంగా పోలవరం జిల్లా ఏర్పాటు చేశామన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా డయాఫ్రం వాల్ దెబ్బతిందని నిపుణులతో అధ్యయనం చేయించి ఇప్పుడు మళ్లీ కొత్త డయాఫ్రాం వాల్ నిర్మాణం చేపడుతున్నట్లు వెల్లడించారు. వారం రోజుల్లో డయాఫ్రం వాల్ నిర్మాణం పూర్తి అవుతుందని గత 21 నెలల్లో ప్రాజెక్టు పనులు వేగవంతం చేశామన్నారు. 2025 జనవరిలో సంక్రాంతి పండుగలో మొదటి విడతగా నిర్వాసితులకు రూ.800 కోట్లు ఇచ్చామని, దీపావళికి రెండో విడతగా రూ.916 కోట్లను నిర్వాసితుల ఖాతాల్లో జమ చేశామని గుర్తు చేశారు. పుష్కరాలకు పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం: ఈ 21 నెలల్లో 26,149 మంది నిర్వాసితులకు మొత్తం రూ.1943.53 కోట్లను చెల్లించామని తెలిపారు. ప్రాజెక్టు తొలిదశలో 38,068 మంది నిర్వాసితులు ఉన్నారని మొత్తం 75 నిర్వాసిత కాలనీల్లో ఇప్పటికే 26 పూర్తి అయ్యాయన్నారు. ఇంకా 49 కాలనీలు నిర్మాణంలో ఉన్నాయని 2026 డిసెంబరు నాటికి వీటి నిర్మాణం పూర్తి అవుతుందని చెప్పారు. ఇంకా రూ.3,500 కోట్ల మేర ఖర్చు చేయాల్సి ఉందని ప్రతీ నిర్వాసితుడికి రూ.3.5 లక్షల మేర ఇంటి నిర్మాణం కోసం ఇస్తున్నట్లు వివరించారు. పారదర్శకంగా నిర్వాసితులకు చెల్లింపులు చేస్తున్నామన్న చంద్రబాబు నిర్వాసితులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. మూడోసారి గోదావరి పుష్కరాలు నిర్వహించే గౌరవం తనకు దక్కిందని ఈ పుష్కరాల నిర్వహణ కంటే ముందే పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని ప్రకటించారు. ప్రారంభానికంటే ముందే నిర్వాసితులందరికీ న్యాయం చేస్తామని హామీ సీఎం ఇచ్చారు. ప్రాజెక్టు పూర్తికి మరో రూ.5 వేల కోట్లు ఖర్చు చేయాల్సి ఉందన్నారు. పోలవరం ప్రాజెక్టు కోసం త్యాగం చేసిన నిర్వాసితులంతా ప్రజల హృదయాల్లో నిలిచి పోతారని స్పష్టం చేశారు. గత పాలకుల నిర్లక్ష్యంతో రూ.440 కోట్ల వ్యయం చేసి కట్టిన డయాఫ్రం వాల్ కొట్టుకుపోయిందని వివరించారు. ఇప్పుడు మళ్లీ రూ.1000 కోట్లతో నిర్మాణం చేపట్టామని కాంట్రాక్టర్లను, ఇంజనీర్లను మార్చకుండా ఉంటే ప్రాజెక్టు పూర్తి అయిపోయేదన్నారు. దాదాపు 6-7 ఏళ్ల పాటు ప్రాజెక్టు ఆలస్యం అయిపోయిందని నిర్వాసితులు కూడా పూర్తిగా సెటిల్ అయ్యేవారని తెలిపారు. పోలవరం నిర్వాసితుల పట్ల తమ ప్రభుత్వానికి కమిట్‌మెంట్ ఉందని నిర్వాసిత యువతకు స్కిల్ డెవలప్ మెంట్ కూడా చేస్తామని స్పష్టం చేశారు. 2027లో పోలవరం పూర్తి: వైఎస్సార్సీపీ హయాంలో పోలవరం నిర్వాసితులు పండగలు అనేది మర్చిపోయారని మంత్రి నిమ్మల ధ్వజమెత్తారు. జగన్ 2 ఏళ్లలో ఎందుకు ఒక రూపాయి ఇవ్వలేదనేది సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. పోలవరం గురించి నిర్వాసితుల గురించి మాట్లాడే అర్హత జగన్ కి లేదన్నారు. పోలవరం కోసం వచ్చిన నిధులను జగన్ దారి మళ్లించారని ఆరోపించారు. పోలవరం తమకు ఎంత ముఖ్యమో పోలవరం నిర్వాసితులు అంతే ముఖ్యమని స్పష్టం చేశారు. 2027లో పోలవరం పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. చంద్రబాబు పోలవరం అనుకున్న సమయానికి పూర్తి చేస్తారని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష తెలిపారు. నేరుగా నిర్వాసితులకు డబ్బులు ఇచ్చే విధంగా ఏర్పాట్లు చేస్తామన్నారు. గోదావరికి 2022లో వరదలు వస్తే తమకు జగన్ పిడికిడి బియ్యం ఇవ్వలేదని పోలవరం నిర్వాసితులు మండిపడ్డారు. నేడు చంద్రబాబు నిర్వాసితులకు కనకవర్షం కురిపిస్తున్నారని కొనియాడారు. చంద్రబాబు మమ్మల్ని ఏనాడూ నిర్వాసితులుగా చూడలేదని త్యాగమూర్తులుగానే పిలుస్తున్నారని చెప్పారు. చంద్రబాబు మా జీవితాల్లో వెలుగులు నింపారని ఆనందం వ్యక్తం చేశారు. నిర్వాసితులను గుర్తించి, గౌరవించింది కూటమి ప్రభుత్వమే అని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వంలోనే తమకు మౌళిక వసతులు కల్పించారని వెల్లడించారు. నాడు, నేడు తమకు అండగా నిలబడింది చంద్రబాబే అని చెప్పారు. ప్రతి కుటుంబానికి న్యాయం జరిగిందంటే అది చంద్రబాబు వల్లే అని తేల్చిచెప్పారు.

# రాజకీయాల్లో విరమణ అంటూ ఉండదు'- రాజ్యసభలో ప్రధానిమోదీ

## మొదటి పేజి తరువాయి

నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి

కొత్తగా ఎన్నికైన ఎంపీలు పాఠాలు నేర్చుకోవాలని ప్రధాని మోదీ సూచన

హెచ్‌డీ దేవెగౌడ, మల్లికార్జున ఖర్గే, శరద్ పవార్ వంటి సీనియర్ నాయకుల నుంచి కొత్తగా ఎన్నికైన ఎంపీలు పాఠాలు నేర్చుకోవాలని ప్రధాని మోదీ సూచించారు. వీరంతా తమ జీవితంలో సగానికి పైగా పార్లమెంటరీ సేవలోనే గడిపారని గుర్తు చేశారు. ఈ క్రమంలోనే రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ కు వీడ్కోలు తెలిపారు. సౌమ్యుడు, మృదుభాషి అయినా కఠిన నిర్ణయాలు తీసుకునే వ్యక్తిగా ఆయనను ప్రశంసించారు. విరామ సమయాల్లో కూడా హరివంశ్ దేశవ్యాప్తంగా పర్యటిస్తూ, జాతీయ ప్రాముఖ్యం గల అంశాలపై యువతతో మమేకమయ్యారని గుర్తు చేశారు. " హెచ్‌డీ దేవెగౌడ, మల్లికార్జున ఖర్గే, శరద్ పవార్ తమ జీవితంలో సగానికి పైగా పార్లమెంటరీ సేవలో గడిపిన సీనియర్ నాయకులు. కొత్తగా ఎన్నికైన ఎంపీలు వారి నుంచి పాఠాలు నేర్చుకోవాలి. సభలో హాస్యం, వ్యంగ్యానికి చాలా అవకాశం ఉందని మనం అప్పుడప్పుడు వింటూనే ఉంటాం. ఈ రోజుల్లో బహుశా అది క్రమంగా తగ్గుతోంది. కానీ మన అఠవాలే మాత్రం ఆ విషయంలో ఎప్పటికీ ఎవర్ గ్రీన్ గా నిలుస్తారు. ఆయన వ్యంగ్యం, హాస్యాన్ని అందిస్తూనే ఉంటారని నాకు పూర్తి నమ్మకం ఉంది."

నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి

'పాత, కొత్త పార్లమెంట్ భవనాల్లో పనిచేసిన అరుదైన ఘనత సొంతం'

పదవీ విరమణ చేస్తున్న కొందరు సభ్యులు పాత, కొత్త పార్లమెంట్ భవనాలు రెండింటిలోనూ పనిచేసిన అరుదైన ఘనతను సాధించారని మోదీ అన్నారు. జీవితాన్ని తీర్చిదిద్దుకోవడానికి ఆరేళ్ల రాజ్యసభ పదవీకాలం అమూల్యమైన అవకాశమని చెప్పారు.

ప్రేమ మాతో పెళ్లి మోదీతో : ఖర్గే

మరోవైపు రాజ్యసభలో ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమంలో ప్రసంగించిన కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాజకీయాలు, ప్రజా జీవితంలో ఉన్నవారు దేశానికి సేవ చేయాలనే తపనతో అలసిపోకుండా, పదవీ విరమణ చేయకుండా ఉంటారన్నారు. ఈ క్రమంలోనే మాజీ ప్రధాని హెచ్‌డీ దేవెగౌడతో తనకు 54 ఏళ్లకు పైగా ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "రాజకీయాల్లో, ప్రజా జీవితంలో ఉన్నవారు దేశానికి సేవ చేయాలనే తపనతో అలసిపోరు, విరమించుకోరు. నాకు దేవెగౌడ 54 ఏళ్ల ముందు నుంచి తెలుసు. నేను ఆయనతో చాలా కాలం పనిచేశాను. ఆ తర్వాత ఏమైందో నాకు తెలియదు. ఆయన మమ్మల్ని ప్రేమించి, మోదీని పెళ్లి చేసుకున్నారు." అంటూ చమత్కరించారు.

26 స్థానాలు ఏకగ్రీవం

కాగా, ఇటీవలె 10 రాష్ట్రాల్లోని 37 రాజ్యసభ స్థానాల భర్తీకి ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ఇచ్చింది.

# దివ్యాంగులతో కలిసి భోజనం చేసిన మంత్రి నారా లోకేశ్

## మొదటి పేజి తరువాయి

అమరావతి :దివ్యాంగుల గౌరవం పెంచేలా ప్రజా ప్రభుత్వం కృషిచేస్తుందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. మంగళగిరిలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో కలిసి ఆర్టీసీ బస్సుల్లో దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే 'దివ్యాంగ శక్తి' పథకాన్ని ప్రారంభించారు. మంగళగిరి బస్ స్టేషన్ నుంచి పెనుమాక వరకు దివ్యాంగులతో కలిసి ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, మంత్రి లోకేశ్ ప్రయాణించారు. అనంతరం ఉండవల్లి నివాసంలో 'దివ్యాంగ శక్తి పథకం' లబ్ధిదారులతో జరిగిన ఆత్మీయ విందు సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగులను ఆత్మీయంగా పలకరించిన మంత్రి లోకేశ్, తన పక్కన కూర్చొన్న శివనాగరాజు, సౌభాగ్య, ఖాశింబి, అన్నపూర్ణమ్మలతో మమేకమై మాటామంతీ కలిపారు. వారితో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, దివ్యాంగుల గౌరవం పెంచాలని, వారిలో పట్టుదల ఎక్కువ అని అన్నారు. అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సృష్టిస్తారని తెలిపారు. వారి నుంచి ఎంతో నేర్చుకోవచ్చని అన్నారు. వికలాంగుల ఆత్మగౌరవం ముఖ్యమని లోకేశ్ పేర్కొన్నారు. సమాజంలో కూడా మహిళలను కించపరిచే పదాలను అందరూ విడనాడాలని, ఇందుకోసం తాను పోరాడుతున్నానని అన్నారు.



### ప్రతి ఉగాదికి జాబ్ కేలండర్ విడుదల

"కూటమి ప్రభుత్వంలో ఇప్పటికే డీఎస్సీ ద్వారా 16వేల ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేశాం. ఉగాదికి జాబ్ కేలండర్ విడుదల చేస్తున్నాం. ఇకపై ప్రతి ఉగాదికి జాబ్ కేలండర్ విడుదల చేసేలా చర్యలు తీసుకుంటాం. ప్రైవేటు రంగంలో పెద్దఎత్తున పెట్టుబడులు రావడం ద్వారా ఎక్కువ సంఖ్యలో ఉద్యోగ, ఉపాధి కల్పన జరుగుతుంది. అందుకే అనేక కంపెనీలను రాష్ట్రానికి తీసుకువస్తున్నాం. మంగళగిరిలో ప్రభుత్వ భూమి లభ్యత చాలా తక్కువగా ఉంది. అందుకే కాజా వద్ద 75 ఎకరాల భూమి కొనుగోలు చేస్తున్నాం. మంగళగిరికి 4,5 ఐటీ కంపెనీలను తీసుకువస్తాం. సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం సమ ప్రాధాన్యత ఇస్తుంది" అని లోకేశ్ తెలిపారు.

### అమెరికా వెళ్లడం నా జీవితంలో అత్యుత్తమ నిర్ణయం

స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు ఎంతో లబ్ధి చేకూరుతోందని లోకేశ్ అన్నారు. స్త్రీలు ఎవరిపై ఆధారపడకూడదని అభిప్రాయపడ్డారు. ఇంటర్ తర్వాత అమెరికా వెళ్లడం తన జీవితంలో అత్యుత్తమ నిర్ణయమని తెలిపారు. అందుకే నా సొంత కాళ్లపై నిలబడగలిగానని, దాదాపు 8 ఏళ్లు నేను అమెరికాలో ఉన్నానని వెల్లడించారు. చదువుతో పాటు ఉద్యోగం చేశానని, దీంతో తనకు ఎంతో అవగాహన వచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగుల యోగక్షేమాలను, ప్రభుత్వం నుంచి అందుతున్న లబ్ధిని ఈ సందర్భంగా మంత్రి అడిగి తెలుసుకున్నారు. పెన్షన్ అందుకున్న తర్వాత ఐవీఆర్ఎస్ కాల్స్, సీఎం సందేశం వస్తున్నాయా అని వాకబు చేశారు. తమ పిల్లలకు ఉద్యోగ అవకాశం కల్పించడంతో పాటు ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ఈ సందర్భంగా మంత్రిని విజ్ఞప్తి చేశారు. ప్రజా ప్రభుత్వంలో అన్నివిధాల అండగా ఉంటామని మంత్రి లోకేశ్ వారికి హామీ ఇచ్చారు. వారితో కలిసి ఫోటోలు దిగారు.

# ఈడీ సోదాలను సీఎం అడ్డుకోవడం సరికాదు- సీఎం మమతపై సుప్రీంకోర్టు అసహనం

## మొదటి పేజి తరువాయి

జనవరి 8న తాము చేసిన సోదాలను సీఎం మమతా బెనర్జీ అడ్డుకున్నారంటూ సుప్రీంకోర్టును ఈడీ ఆశ్రయించింది. తమ సోదాలు జరుగుతుండగానే ప్రతీక్ జైన్ నివాసంలోకి సీఎం ప్రవేశించి, ల్యాప్‌టాప్, ఫోన్, పలు డాక్యుమెంట్లను తీసుకెళ్లారని ఆరోపించింది. సీఎం హోదాలో ఉన్న మమతా బెనర్జీ ఇలా చేయడం తీవ్రమైన అధికార దుర్వినియోగమేనని సుప్రీంకోర్టుకు ఈడీ తెలిపింది. ఈవిధంగా వ్యవహరించినందుకు ముఖ్యమంత్రి మమతపై, ఆమెతో కలిసి ఈడీ దర్యాప్తుకు అంతరాయం కలిగించిన రాష్ట్ర అధికారులపై పోలీసు కేసులు నమోదు చేయాలని దేశ సర్వోన్నత న్యాయస్థానాన్ని కోరింది.

### ఈడీకి పిటిషన్ వేసే అవకాశమివ్వడం సమాఖ్య వ్యవస్థకు ముప్పు: బంగాల్ ప్రభుత్వం

ఈ వ్యవహారంలో బంగాల్ రాష్ట్ర ప్రభుత్వం తరపున సీనియర్ అడ్వకేట్ శ్యామ్ దివాన్ వాదనలు వినిపించారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పిటిషన్‌ను దాఖలు చేసే అవకాశాన్ని ఒక కేంద్ర ప్రభుత్వ విభాగానికి కల్పించడం అనేది దేశ సమాఖ్య వ్యవస్థకు ముప్పు లాంటిదని శ్యామ్ దివాన్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలపై పిటిషన్లు వేసే హక్కు సీబీఐ, ఈడీ, నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో, డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్, సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీస్ వంటి దర్యాప్తు సంస్థలకు లేదన్నారు. రాష్ట్రస్థాయి దర్యాప్తు సంస్థలైన సీఐడీ, విజిలెన్స్ కమిషన్, యాంటీ కరప్షన్ బ్యూరోలకు కూడా ఇలాంటి హక్కు లేదని ఆయన సుప్రీంకోర్టులో వాదన వినిపించారు.

### ముఖ్యమంత్రే సోదాలను అడ్డుకుంటే ఏం చేయాలి

ఈక్రమంలో న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా జోక్యం చేసుకొని కీలక ప్రశ్నలు అడిగారు. నేరుగా రాష్ట్ర ముఖ్యమంత్రే కేంద్ర దర్యాప్తు సంస్థ సోదాలను అడ్డుకునే అసాధారణ పరిస్థితులు తలెత్తితే ఏం చేయాలని ఆయన ప్రశ్నించారు. ఈ కేసులో తమ సోదాలను స్వయంగా సీఎం మమతా బెనర్జీయే అడ్డుకున్నారని కేంద్ర దర్యాప్తు సంస్థ ఈడీ ఆరోపిస్తోందని న్యాయమూర్తి గుర్తుచేశారు. "ఒకవేళ ఆర్టికల్ 226ను అమలు చేయలేకపోతే, ఆర్టికల్ 32ను కూడా అమలు చేయలేరు. అలాంటప్పుడు ఎవరు నిర్ణయిస్తారు భవిష్యత్తులో వేరొక ముఖ్యమంత్రి, వేరొక దర్యాప్తు సంస్థ సోదాలకు అడ్డుతగలొచ్చు. ఇలాంటి పరిస్థితుల్లో రాజ్యాంగపరమైన పరిష్కారమేంటి అనే విషయంలో శూన్యత ఉండకూడదు" అని న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా తెలిపారు.

### నేరుగా కేంద్ర ప్రభుత్వమే చర్యలను చేపట్టాలి: బంగాల్ ప్రభుత్వ అడ్వకేట్

తదుపరిగా బంగాల్ ప్రభుత్వం తరపు న్యాయవాది శ్యామ్ దివాన్ వాదనను కొనసాగిస్తూ, ఇలాంటి అంశాలకు రాజ్యాంగం ఒక పరిష్కారాన్ని అందిస్తుందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కేంద్ర దర్యాప్తు సంస్థ సొంతంగా కాకుండా, నేరుగా కేంద్ర ప్రభుత్వమే తగిన చర్యలను చేపట్టాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమస్యపై నెలకొన్న శూన్యత కారణంగా, విస్తృత ధర్మాసనం ద్వారా అధికారిక నిర్ణయం అవసరమన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈవిధంగా దర్యాప్తు సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వాలపై పిటిషన్లు వేసే అవకాశాన్ని కల్పిస్తే, ఇందులో కోర్టులు జోక్యం చేసుకోవాల్సిన పరిస్థితి వస్తుందని న్యాయవాది శ్యామ్ దివాన్ చెప్పారు. దీనివల్ల దేశ సమాఖ్య వ్యవస్థ ప్రమాదంలో పడుతుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య పరిష్కారానికి నోచుకోని న్యాయవివాదాలకు దారితీస్తుందన్నారు. ఇక ఈ కేసుపై తదుపరి వాదనలను మార్చి 24న వింటామని సుప్రీంకోర్టు బెంచ్ తెలిపింది.

# 40 సెకన్లలో 64 పుషప్స్- రెండు బొటనవేళ్లపై ఈ ఫీట్ సాధించిన 'విక్కీ'

## మొదటి పేజి తరువాయి

లోధికి చెందిన హర్‌ప్రీత్ సింగ్ అలియాస్ విక్కీ డియోల్. కేవలం 40 సెకన్లలో చేతి బొటనవేళ్లపై 64 పుషప్స్ తీశారు. ఈ క్రమంలో వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకున్నారు.

తన పాత రికార్డును బద్దలు కొట్టిన విక్కీ

విక్కీ డియోల్ 2021లో 40 సెకన్లలో 40 పుషప్స్ తీశారు. తాజాగా ఇప్పుడు తన రికార్డు తానే బద్దలు కొట్టారు. 40 సెకన్లలో చేతి బొటనవేలుపై 64 పుషప్స్ తీశారు. 3 అడుగుల ఎత్తులో ఉంచిన మూడు ఇనుప కడ్డీలపై బ్యాలెన్స్ చేస్తూ ఈ ఫీట్‌ను సాధించారు. అంతేకాకుండా పుషప్స్ తీసే సమయంలో ఒక కాలిని గాలిలో ఉంచారు. చండీగఢ్‌లోని పంజాబ్ విశ్వవిద్యాలయంలో జరిగిన 'ఫిట్ ఇండియా కార్నివాల్'లో ఈ ప్రదర్శన చేసి అందరినీ ఆశ్చర్యపరిచారు. తన కుమారుడు సాధించిన విజయం పట్ల విక్కీ డియోల్ తల్లి సంతోషం వ్యక్తం చేశారు. కుటుంబంలో అందరూ ఆరోగ్యం ఉంటే, ఆ ఫ్యామిలీ చాలా హ్యాపీగా ఉంటుందన్నారు.

తల్లి ప్రోత్సాహంతో ఉన్నత శిఖరాలకు

తాను ఫిట్‌నెస్ రంగంలోకి అడుగుపెట్టడానికి స్ఫూర్తి తన తల్లేనని విక్కీ డియోల్ తెలిపారు. "నా తల్లి ఒక ప్రైమరీ స్కూల్‌లో టీచర్‌గా పనిచేసేవారు. నన్ను చిన్నప్పటి నుంచి క్రీడలు, ఫిట్‌నెస్ పట్ల ప్రోత్సహించింది. ఆ స్ఫూర్తే నన్ను నిరంతరం ముందుకు నడిపించింది. ఇప్పుడు ఒక్క రోజు కూడా విరామం లేకుండా నేను సాధనను కొనసాగిస్తున్నాను. నేను ఈ స్థాయికి అంత ఈజీగా రాలేదు. కేవలం 40 సెకన్లలో 64 పుషప్స్ చేయడం వెనుక కొన్ని సంవత్సరాల కఠోన శ్రమ దాడి ఉంది. నేను ప్రతిరోజూ 7-8 గంటలపాటు వ్యాయామం చేస్తాను." అని విక్కీ డియోల్ వెల్లడించారు.

'ఈ స్థాయికి చేరుకోవడానికి ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నాను'

రెండు బొటన వేళ్లపై పుషప్స్ చేయడం చాలా కష్టమని విక్కీ డియోల్ తెలిపారు. ఈ సాధన చేయడానికి తనకు సుమారు 10- 15 ఏళ్ల సమయం పట్టిందని గుర్తు చేశారు. మొదట్లో తాను అరచేతులపై పుషప్స్ చేసేవాడినని వెల్లడించారు. ఆ తర్వాత వేళ్లపై, ఆపై రెండు బొటన వేళ్లపై పుషప్స్ తీయడం సాధన చేసి విజయం సాధించానని చెప్పారు. ఈ గమ్యాన్ని చేరుకోవడానికి తాను ఎన్నో కష్టాలను ఎదుర్కోవాల్సి వచ్చిందని స్పష్టం చేశారు. ప్రతిరోజూ తెల్లవారుజామున 3 గంటలకు నిద్రలేచి, సుమారు ఆరు-ఏడు గంటల పాటు సాధన చేస్తానని చెప్పారు. డైట్‌లో భాగంగా ఇంట్లోని పాలు, లస్సీ, పంజాబ్ గ్రామీణ ఆహారాన్ని మాత్రమే తింటానని వివరించారు. '3 అడుగుల ఎత్తులో ఉన్న ఇనుప రాడ్లపై బ్యాలెన్స్ పాటిస్తూ ఈ ప్రదర్శన ఇవ్వడం చాలా సవాల్‌తో కూడుకున్న విషయం. ఇంట్లో సాధన చేసేటప్పుడు ఒత్తిడి తక్కువగా ఉంటుంది. కానీ వందలాది మంది ప్రేక్షకుల సమక్షంలో ప్రదర్శన ఇవ్వాల్సి వచ్చినప్పుడు కాస్త ఒత్తిడి ఉంటుంది. గందరగోళానికి గురవుతాం. ఈసారి నేను నా పాత రికార్డు అయిన 40 పుషప్స్‌ను అధిగమించి కొత్త రికార్డు సృష్టించడానికి సిద్ధమైనప్పుడు నా మనసులో అనేక ఆలోచనలు వచ్చాయి. ఎందుకంటే ఈ స్థాయికి చేరుకోవడానికి నాకు ఎన్నో ఏళ్లు పట్టింది. పైగా నా పాత రికార్డును ఇప్పటి వరకు ఎవరూ అధిగమించలేదు. నేను మూడో తరగతి నుంచే క్రీడలలో పాల్గొంటున్నాను. ఆరోగ్యంగా ఉండటం, ఇతరులను కూడా అలాగే ఉండేలా ప్రేరేపించడం నా దైనందిన ప్రయత్నం. నాలాంటి ఇతర ఫిట్‌నెస్ ప్రియులతో కలిసి పంజాబ్‌లోని పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఫిట్‌నెస్ పట్ల అవగాహన కల్పించడానికి కృషి చేస్తున్నాను" ఈ ప్రయాణంలో తనకు కుటుంబం, స్నేహితులు అండగా నిలిచారని విక్కీ డియోల్ తెలిపారు. వారి ప్రోత్సాహం, ప్రేరణ వల్లే తాను ప్రస్తుతం ఈ స్థాయికి చేరుకోగలిగానని చెప్పారు. నేటి యువత ఫిట్‌నెస్ పట్ల తక్కువ శ్రద్ధ చూపుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కానీ ఆరోగ్యంపై యువత దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ఆరోగ్యకరమైన శరీరం అనేది ఆరోగ్యకరమైన జీవితానికి పునాదని

# ఎమ్మెల్సీతీన్మార్ మల్లన్న కలిసిన టీం దండే విజయుడు వనపర్తి జిల్లా కన్వీనర్

**గొల్లపల్లి చీర్కపల్లి రిజర్వాయర్ అఖిల పక్ష పోరాట సమితి**

**ప్రజా వ్యతిరేక నిర్ణయాలను తిప్పికొడతాం**






ఏదుల మండలం మార్చి 18 (వార్త నిర్భయం )

ఏదుల మండలం కేంద్రంలో జరుగుతున్న రిజర్వాయర్ యొక్క ధర్నా ఈరోజు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మర్యాద పూర్వకంగా వినతి పత్రం ఇవ్వడం జరిగింది టీం(దండే విజేయుడు వనపర్తి జిల్లా కన్వీనర్) నుంచి పిలుపు మేరకు గొల్లపల్లి-చీర్కపల్లి రిజర్వాయర్ వ్యతిరేక అఖిల పక్ష పోరాట సమితి సభ్యులు అయిన దొడ్ల రాములు, మద్దం రమేష్, అబ్దుల్ మహమూద్, బంకల సునీల్ కుమార్ హైదరాబాద్ వచ్చి ఎమ్మెల్సీతీన్మార్ మల్లన్న ని కలువడం జరిగింది. మల్లన్న సానుకూలంగా స్పందించి మాట్లాడుతూ మన గొల్లపల్లి-చీర్కపల్లి రిజర్వాయర్ అంశం తలా తోక లేని పనికిరాని ప్రాజెక్టు అని రైతులను మరియు ప్రజలను ముంచే ప్రాజెక్టు అని అన్నారు. అసెంబ్లీ(శాసన మండలి) సమావేశాలు జరుగుతున్న కారణంగా ఇప్పుడు రాలేకపోతున్నందుకు చింతిస్తున్నాను. నేను త్వరలోనే వచ్చి నా సంపూర్ణ మద్దతు ఇస్తాను. గొల్లపల్లి ధర్నా చౌక్ దగ్గరికి వచ్చి రైతులకు మరియు ప్రజలకు వివరంగా ఈ రిజర్వాయర్ గురించి చెప్తాను అని తన సంఘిభావం తెలియచేయడం జరిగింది.తనతో పాటు రాష్ట్ర స్థాయి నాయకులతో వస్తారని అని తెలియచేయడం జరిగింది.అలాగే ఈరోజు మరి కొంత మంది.రాజకీయ పార్టీ మరియు వివిధ ప్రజా సంఘాల ముఖ్య నాయకులను కలువడం జరిగింది. వారు మన ధర్నా చౌక్ కి పూర్తి మద్దతు తెలియచేస్తూ గొల్లపల్లి దగ్గరికి వస్తాము హామీ ఇవ్వడం జరిగింది. మన ఆరు గ్రామాల రైతులు మరియు ప్రజలు ధైర్యంగా ఉండాలని అఖిల పక్ష నాయకులుగా భరోసా ఇస్తున్నాం. రిజర్వాయర్ కోసం ఇంకా కేంద్రమంత్రులను మరియు నాయకులను కూడా కలవడానికి సిద్ధంగా ఉన్నాము. కచ్చితంగా రిజర్వాయర్ అడ్డుకొని తిరుతాం అని కాంగ్రెస్ ప్రభుత్వంమరియు ఎమ్మెల్సీచేస్తున్నా ప్రజావ్యతిరేక నిర్ణయాలను తిప్పికోడతాం అని హెచ్చరిస్తున్నాం.

# కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి ఆరు గ్యారెంటీలు అమలు చేయిస్తాం.

**బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు.**



వనపర్తి బ్యూరో మార్చి 18 (వార్త నిర్భయం) వనపర్తి పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ఆరు గ్యారెంటీలు 420 హామీలు అమలు చేయాలని కోరుతూ స్థానిక తహసిల్దార్ వినతి పత్రం అందజేశారు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు గత ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో ఉన్న సంక్షేమ పథకాలను అమలు చేస్తూనే వారి కన్నా అధికంగా ఇస్తామని గ్యారెంటీ లిచ్చి యువకులు మహిళలు రైతులు వ్యవసాయ కూలీలతో ఓట్లు వేయించుకొని గద్దెనెక్కి 27 నెలలైనా ఒక్క హామీ కూడా అమలు చేయకుండా తెలంగాణ రాష్ట్ర ప్రజానీకాన్ని తీవ్రంగా మోసం చేశారని ఎన్నికలకు ముందు బీసీ డిక్లరేషన్ యూత్ డిక్లరేషన్ వ్యవసాయ డిక్లరేషన్ పేరిట హామీలిచ్చి అధికారంలోకొస్తే వాటికి చట్టబద్ధత కల్పిస్తామని మాయ మాటలు చెప్పి ఒక్క హామీని కూడా అమలు చేయడం లేదని తెలంగాణ ప్రజలకు ఇచ్చిన గ్యారెంటీలు హామీలను అమలు చేసే వరకు ప్రజలతో కలిసి బిజెపి పెద్ద ఎత్తున ప్రజా పోరాటాలు కొనసాగిస్తుందని రేవంత్ రెడ్డి మెడలు వంచి పథకాల అమలు సాధించేవరకు బిజెపి పార్టీ విశ్రమించబోదని హెచ్చరించారు.కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు పట్టణ అధ్యక్షుడు ఏ రాజశేఖర్ గౌడ్, మాజీ ఉపాధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్ రెడ్డి 26వ వార్డు కౌన్సిలర్ ఎం విజయసాగర్ సీనియర్ నాయకులు ఆగపోగు కుమార్ దాసరాజు ప్రవీణ్ కొమ్ము శ్రీనివాసులు ఆరో వార్డు మాజీ కౌన్సిలర్ కంచరవి 13వ వార్డు కంటెస్టెంట్ కౌన్సిలర్ కే గోపీనాథ్ పట్టణ నాయకులు సూర్యవంశం శీను రాయన్న సాగర్ ఆగపోగు చాణిక్య ఉపేందర్ యాదవ్ చిన్న రాయుడు నితిన్ తదితరులు పాల్గొన్నారు

# పనిచేయని అధికారులు సెలవు పెట్టి వెళ్ళండి

**మున్సిపల్ అధికారుల పనితీరుపై ఆగ్రహం.**

**నిబద్ధతతో పనిచేయాలనుకుంటే చెయ్యండి**

**హాజరైన. విద్యుత్ శాఖ అధికారులు.**

**మిషన్ భగీరథ పథకం అధికారులు.**

**పాత పద్ధతులు మార్చుకోకపోతే కఠిన చర్యలు తప్పవు.**

**చిన్న చిన్న సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించాలి**

**వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి.**



వనపర్తి బ్యూరో మార్చి 18 (వార్త నిర్భయం)

వనపర్తి వేసవిని దృష్టిలో ఉంచుకొని వనపర్తి పట్టణంలోని తాగునీటి సరఫరాపై ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి బుధవారం మున్సిపల్ అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే తాగునీటికి సంబంధించిన పలు అంశాలపై అధికారులతో చర్చించారు రామన్ పాడు, ఎర్రగట్టు, కానాయపల్లి, గుంపుగట్టు ల నుంచి సరఫరా అయ్యే నీటి వినియోగంపై వివరాలు తెలుసుకున్నారు పలుచోట్ల అధికారుల నిర్లక్ష్యం వల్ల చిన్న చిన్న సమస్యలు పరిష్కారం కాకపోవడంతో తాగునీటి సమస్య ఏర్పడినట్లు ఆయన గుర్తించారులిబిరామన్పాడు తాగునీటి సరఫరా, మిషన్ భగీరథ తాగునీటి సరఫరాలకు సంబంధించి ఎప్పుడు సమస్యలనప్పుడే పరిష్కరించాలని సూచించారు విద్యుత్ పరమైనసమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్సీ తిరుపతయ్య కిలిబిమిషన్ భగీరథ నీరు ప్రతి ఇంటికి చేరేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలనిమిషన్ భగీరథ ఈ ఈ కి ఎమ్మెల్యే ప్రత్యేకంగా సూచించారు మున్సిపాలిటీలో తాగునీటి సరఫరాకు అసలు నియమించిన 74 మంది ఉద్యోగస్తులు ఇతరత్రా పనులు చేస్తున్నారని వారిని వెంటనే మాన్పించి కేవలం తాగునీటి సరఫరా పనిని అప్పగించారని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు వాటర్ లైన్మెన్ లతో మాట్లాడి నేరుగా సమస్యలను అడిగి తెలుసుకున్నారుచిన్న చిన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని.. పట్టణంలోని కాలనీలలో గల నల్లాలకు ఆఫ్ ఆన్ నియంత్రిక లేకపోవడంతో తాగునీరు వృధా అవుతుందని లైన్మెన్లు ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకొచ్చారులిబిదాదాపు 200 బోర్లు ఉన్నాయని అందులో కొన్నిట్లలో మోటర్లు లేక నిరుపయోగ ఉన్నాయని ప్రతి బోర్లు వినియోగంలోకి తీసుకురావాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు బుగ్గపల్లి తండా, గుంపుగట్టు వద్ద ఎలాంటి విద్యుత్ సమస్య లేకుండా చూసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు ఎమ్మెల్యే సూచించారులిబిమున్సిపాలిటీలో కావలసినంత మాన్ పవర్ పెంచుకోవాలని ఎక్కడ సమస్య ఉన్న వెంటనే పరిష్కరించాలని ఆయన సూచించారులిబిఅధికారులు ప్రతిరోజు జరిగే రోజువారి వివరాలను మున్సిపల్ చైర్మన్ కి ప్రతిరోజు వివరించాలని అదేవిధంగా ప్రత్యేక సమయం కేటాయించుకుని పట్టణ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను నమోదు చేసుకోవాలని ఎమ్మెల్యే అధికారం సూచించారు పని చేయాలనుకుంటే పాత పద్ధతులు మానుకోవాలని విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది మాత్రం లేదని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు వారం రోజుల్లో తాగునీటి సమస్యలన్నీ పరిష్కారం అవ్వాలని అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ వనపర్తి మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఉల్లాసం గా ఉత్సాహం గా కబడ్డీ ఆడిన కొల్లాపూర్ మాజీ

**ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి.**





చిన్నంబావి, మార్చి 18, వార్త నిర్భయం.

చిన్నంబావి మండల కేంద్రం లో నిర్వహిస్తున్న కబడి పోటీలను కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని బుధవారం రోజు ప్రారంభించారు. కబడి ఆటల పోటీలను ప్రారంభించేందుకు చిన్నంబావి మండల కేంద్రానికి వచ్చిన హర్షవర్ధన్ రెడ్డి కి బి ఆర్ఎస్ పార్టీ నాయకులు చిన్నంబావి మండల మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ, జెడ్పిటిసి వెంకట్రావమ్మ లు స్వాగతం పలికారు.గ్రామస్తులు బి ఆర్ఎస్ పార్టీ నాయకులు తనకు స్వాగతం పలుకుతూ నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న హర్షవర్ధన్ రెడ్డి ర్యాలీ మధ్య భాగం లో చిన్నంబావి మండల కేంద్రం లోని చౌరస్తా లో ఉన్న బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఆయనకు నివాళాలు అర్పించారు.అనంతరం కబడ్డీ నిర్వహణ కోర్టు లోకి చేరుకొని టాస్ వేసి కబ్బడి పోటీలను ప్రారంభించిన హర్షవర్ధన్ రెడ్డి కబడ్డీకోర్టులోకాసేపు ఉల్లాసం గా ఉత్సాహం గా కబడ్డీ ఆడుతున్న ఆటగాళ్లకు షేక్ అండ్ ఇస్తూ వారిని పరిచయం చేసుకున్నారు.కబడి ఆడుతూ క్రీడాకారులలో ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని రేకెత్తించారు.ఈ సందర్భం గా కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఇలాంటి క్రీడలు నిర్వహించడం గ్రామస్తుల లో ఉన్న అన్యున్యత బేధాభిప్రాయాలను దూరం చేస్తూ ఒకటి చేస్తాయని సోదర భావాన్ని పెంపొందిస్తాయని మానసికల్లాసాన్ని కలగజేస్తాయని ఆయన అన్నారు.ప్రస్తుత ఆధునిక యుగం లో ఒకప్పటి క్రీడలు కనుమరుగవుతున్న నేపథ్యం లో గ్రామీణ ప్రాంతాలలో కబడ్డీ లాంటి క్రీడలను నిర్వహించడం పట్ల కబడ్డీ పోటీల నిర్వాహకు లను, క్రీడాభిమానులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి వెంకటరమణ, మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ, మాజీ వైస్ ఎంపీపీ పుష్పలత, చిన్నంబావి టిఆర్ఎస్ సర్పంచులు, టిఆర్ఎస్ కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో తీవ్ర విషాదం జిల్లా సింగల్ విండో మాజీ చైర్మన్ ఆత్మహత్య

**- నాగర్ కర్నూల్ జిల్లా సంఘటనలో మాజీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు**



నాగర్కర్నూల్ మండలం మార్చి 18 (వార్త నిర్భయం )

నాగర్ కర్నూల్ జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది మాజీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ఇవాళ ఆత్మహత్యకు పాల్పడ్డాడు వనపట్లలోని తన సొంత స్టోన్ క్రషింగ్ మిషన్ కార్యాలయంలో ఆయన ఉరి వేసుకొని ప్రాణాలు విడిచారు స్థానికులు గ్రామస్తులు కథనం ప్రకారం శ్రీనివాస్ రెడ్డి గత కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులతో సత మత్త అవుతున్నట్లు గా తెలుస్తుంది ఈ క్రమంలోని మనస్థాపానికి గురైన ఆయన తన కార్యాలయంలో ఎవరు లేని సమయంలో ఈ ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం ఈ మేరకు సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు ప్రారంభించారు శ్రీనివాస్ రెడ్డి మృతితో ఆయన కుటుంబ సభ్యులు అనుచరులు తీవ్ర దిగ్బంధానికి లోనయ్యారు

# న్యూ జనరేషన్ స్కూల్‌లో ఉగాది వేడుకలు ఘనంగా స్కూల్ ప్రిన్సిపల్ సీతారామాచారి



సూర్యాపేట బ్యూరో మార్చి 18 వార్తా నిర్భయంసూర్యాపేట : జమ్మిగడ్డలోని న్యూ జనరేషన్ స్కూల్‌లో ఉగాది తెలుగు సంవత్సరాది వేడుకలు ఘనంగా నిర్వహించబడినవి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి ఉత్సాహంగా పాల్గొన్నారు. స్కూల్ ప్రాంగణం పండుగ వాతావరణంతో కళకళలాడింది.ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ సీతారామాచారి మాట్లాడుతూఉగాది మన తెలుగు సంస్కృతి మరియు సంప్రదాయాలకు ప్రతీక. ఈ పండుగ ద్వారా విద్యార్థులకు మన సంస్కృతి విలువలను తెలియజేయడం చాలా ముఖ్యము. చదువుతో పాటు సంస్కృతి, సంప్రదాయాలను కూడా పిల్లలు నేర్చుకోవాలి.ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, వారి సృజనాత్మకతను వెలికి తీస్తాయి. ప్రతి విద్యార్థి జీవితంలో ఉన్నత శిఖరాలను చేరాలని ఆకాంక్షిస్తున్నాము అని తెలిపారు.విద్యార్థులు ఉగాది పండుగ ప్రాముఖ్యతను తెలియజేస్తూ సాంస్కృతిక కార్యక్రమాలు, పాటలు, నృత్యాలు ప్రదర్శించారు. ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు కూడా ఈ కార్యక్రమాన్ని ఆసక్తిగా వీక్షించారు. చివరగా, విద్యార్థులు ఉగాది పచ్చడి తయారు చేసి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు కలసి ఆనందంగా ఆస్వాదించారు.

# బల్పం పట్టే చేతులతో బెత్తం పట్టి విద్యాబాదన




చిన్నచింతకుంట మార్చి 18 ( వార్త నిర్భయం ); చిన్న చింతకుంట మండలంలోని సాందీప పాఠశాలలో బుధవారం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులే బల్పం పట్టి చేతులతో బెత్తం పట్టి ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు బోధించారు. డీఈవోగా దీన, ఎంఈవోగా అదీబ్, హెచ్ఎంగా నిఖిల్, పీఈటీగా ప్రణీత్ వ్యవహరించగా, పలువురు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ కాంతయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో ఉపాధ్యాయులు ఎదుర్కనే సమస్యలు, బాధ్యతలు ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులకు అవగాహన అవుతాయని తెలిపారు. స్వయం పరిపాలన దినోత్సవం విద్యార్థులకు తీపి జ్ఞాపకాలను మిగిలుస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలను, అధిరోహించి, పాఠశాలకు , గ్రామానికి మంచి పేరు తీసుకుని రావాలని సూచించారు. తదనంతరం ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ కాంతయ్య , ప్రధానోపాధ్యాయుడు కృష్ణయ్య ఉపాధ్యాయులు సుధాకర్, నవీన్, రేవతి, రాగిణి, కవిత, మేఘన, శ్రీలత, ఫాతిమా,మహేజా, మసుధ, సమ్రీన్,సునీత, గౌరీ, రేష్మ తదితరులు పాల్గొన్నారు.

# యాసంగి రైతు భరోసా కు దరఖాస్తు చేసుకోండి: వ్యవసాయ అధికారి రాజేష్ ఖన్నా.



చిన్న చింతకుంట మార్చి 18 ( వార్త నిర్భయం ); యాసంగి రైతు భరోసా కు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రాజేష్ ఖన్నా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 28 నాటికి కొత్తగా పట్టాదార్ పాస్ పుస్తకం గల రైతులు ఈ యాసంగి రైతు భరోసా కు అరువు లు అన్నారు. ఈ రైతు భరోసా కు పట్టాదారు పాస్ పుస్తకం లేదా డిజిటల్ సంతకంతో కూడిన రిజిస్టర్ డాక్యుమెంట్లు జిరాక్స్ ఆధార్ కార్డు బ్యాంకు సేవింగ్ ఖాతా జిరాక్స్ కాపీలతోపాటు పూర్తి వివరాలతో నింపిన దరఖాస్తు పత్రాన్ని స్థానిక రైతు వేదికలో ఉన్న మండల విస్తరణ అధికారులకు అందజేయాలని వ్యవసాయ అధికారి తెలిపారు. అర్హత ఉన్న ప్రతి రైతు ఈనెల 25 లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ అధికారి కోరారు.

# కంపెనీల లాభాల వేటలో 'బాల్యం' బలి.

**ఓం శివశక్తి ఐరన్ ఇండస్ట్రీస్ నిర్లక్ష్యం.**

**13 ఏళ్ల బాలుడి మృతి**

**కార్మిక శాఖ నిద్రపోతోందా? 18 ఏళ్ల లోపు వారు పనుల్లో ఉంటే పట్టదా?**

**మృతి చెందిన సౌరబ్ కు సంబంధించిన రెండు ఆధార్ కార్డులు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి.**

రంగారెడ్డి బ్యూరో మార్చి 18 (వార్త నిర్భయం)
రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలం(మొగిలిగిద్ద):
చట్టాలు చుట్టాలయ్యాయా? లేక అధికారుల కళ్లు కాసులకు అమ్ముడుపోయాయా? షాద్‌నగర్ పారిశ్రామిక ప్రాంతంలో పసి ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నా యంత్రాంగం ఎందుకు మౌనం వహిస్తోంది? రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామపంచాయతీ పరిధిలోని ఓం శివశక్తి ఐరన్ ఇండస్ట్రీస్ లో జరిగిన 13 ఏళ్ల బాలుడు సౌరబ్ కుమార్ మృతి ఇప్పుడు పారిశ్రామిక వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.
ప్రమాదం కాదు.. ఇది ముమ్మాటికీ హత్యే!
బీహార్‌కు చెందిన రంజిత్ కుమారుడు సౌరబ్ (13)ను చట్టవిరుద్ధంగా కంపెనీలో కాంట్రాక్ట్ బేసిస్‌పై పనికి పెట్టుకున్నారు. పది రోజుల క్రితం లారీ పైనుండి పడి తలకు తీవ్ర గాయమైనా, యాజమాన్యం కనికరించలేదు. కనీసం ఆసుపత్రికి తీసుకెళ్లకుండా స్థానిక ఆర్ఎంపీ వద్ద చికిత్స చేయించి, ఆ పసివాడితో మళ్లీ పది రోజుల పాటు బలవంతంగా పని చేయించుకున్నారు. నిన్న అస్వస్థతతో ఆసుపత్రికి తరలించే లోపే ఆ బాలుడు మృతి చెందడం యాజమాన్య క్రూరత్వానికి పరాకాష్ట. సేఫ్టీ హెల్మెట్ ఉండి ఉంటే ఆ బాలుడు బతికేవాడని, కానీ కంపెనీలో కనీస భద్రత లేదని స్థానికులు మండిపడుతున్నారు.



**చట్టం ఏం చెబుతోంది? అధికారులు ఏం చేస్తున్నారు?**

భారత రాజ్యాంగం ప్రకారం 14 ఏళ్ల లోపు పిల్లలను ఏ పనిలోనైనా పెట్టుకోవడం నేరం. అలాగే బాల కార్మిక (నిషేధ మరియు నియంత్రణ) సవరణ చట్టం-2016 ప్రకారం 18 ఏళ్ల లోపు వారిని (అడోలెసెంట్స్) ఐరన్ ఇండస్ట్రీస్ వంటి ప్రమాదకరమైన పరిశ్రమల్లో పనికి పెట్టుకోవడం పూర్తిగా నిషిద్ధం.13 ఏళ్ల బాలుడు రోజూ కంపెనీకి వస్తుంటే, గేటు వద్ద సెక్యూరిటీ నుండి లోపల ఉండే మేనేజర్ల వరకు ఎవరికీ చట్టం గుర్తుకు రాలేదా?షాద్‌నగర్ చుట్టుపక్కల వందలాది కంపెనీలు ఉన్నాయి. కార్మిక శాఖ అధికారులు నెలవారీ తనిఖీలు ఎందుకు చేయడం లేదు? కేవలం ఓం శివశక్తి కంపెనీలోనే కాదు, ఇక్కడి మెజారిటీ కంపెనీల్లో బాల కార్మికులు మగ్గుతున్నారని కార్మిక సంఘాలు మొత్తుకుంటున్నా అధికారులు ఎందుకు స్పందించడం లేదు?

**కంపెనీని సీజ్ చేయాలి: రాజు నాయక్ డిమాండ్**

కార్మిక సంఘం నాయకుడు రాజు నాయక్ మాట్లాడుతూ.. "షాద్‌నగర్ ఇండస్ట్రియల్ ఏరియాలో ఇలాంటి ప్రమాదాలు ఎన్నో జరుగుతున్నాయి. కంపెనీలు తమ పలుకుబడితో కేసులను కప్పిపుచ్చుతున్నాయి. అధికారుల అండదండలు లేనిదే ఇంత దారుణంగా బాల కార్మికులతో పనులు చేయించడం సాధ్యం కాదు. ఈ కంపెనీని వెంటనే సీజ్




చేయాలి, బాధ్యులపై 304 సెక్షన్ కింద క్రిమినల్ కేసులు నమోదు చేయాలి," అని డిమాండ్ చేశారు.ఇతర రాష్ట్రాల నుండి పొట్ట చేతబట్టుకొని వచ్చిన నిరుపేద కుటుంబాల జీవితాలతో ఆడుకుంటున్న ఇలాంటి కంపెనీల పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరించకపోతే, మరిన్ని ప్రాణాలు బలికాక తప్పదు. ఉన్నతాధికారులు స్పందించి బాధితుడికి న్యాయం చేయాలని, బాల కార్మిక వ్యవస్థను షాద్‌నగర్ నుండి పారద్రోలాలని ప్రజలు కోరుతున్నారు.ఆధార్ కార్డుల మిస్టరీ: చట్టాన్ని మోసం చేసే కుట్ర?మృతి చెందిన సౌరబ్ కు సంబంధించిన రెండు ఆధార్ కార్డులు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి.మొదటి కార్డు: ఇందులో పుట్టిన తేదీ 2011 అని ఉంది. దీని ప్రకారం బాలుడి వయస్సు కేవలం 13 ఏళ్లు మాత్రమే.రెండవ కార్డు: ఇందులో పుట్టిన తేదీని 2007 గా మార్చారు.విస్తుపోయే నిజం: ఈ రెండు కార్డులలోనూ ఆధార్ నంబర్ మాత్రం ఒక్కటే ఉండటం గమనార్హం.13 ఏళ్ల బాలుడిని పనిలో పెట్టుకోవడం నేరమని తెలిసి, అధికారుల కళ్లు గప్పేందుకే పుట్టిన తేదీని మార్చి పనులు చేయించుకున్నారా? అనే అనుమానాలు బలపడుతున్నాయి. 2011 అని స్పష్టంగా ఉన్నా, కంపెనీ యాజమాన్యం మరియు లేబర్ కాంట్రాక్టర్లు అతడిని చిన్నారిగా ఎందుకు గుర్తించలేదు? లేక "ఎవరు అడుగుతారులే" అన్న ధీమాతో ప్రాణాలతో చెలగాటం ఆడారా? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు

# మత సామరస్యానికి నిదర్శనం ఇఫ్తార్ విందు

**రాష్ట్ర మంత్రి కొండా సురేఖ**

**ముస్లిశీ సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు**

వరంగల్.ప్రతినిధి మార్చి 18( వార్త నిర్భయం ) రంజాన్ మాసంలో నిర్వహించే ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీకలు అని రాష్ట్ర మంత్రి కొండా సురేఖ తెలిపారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని వరంగల్ ఎల్బీనగర్ లోని ఏ వన్ క్లాసిక్ కన్వెన్షన్ హాల్ లో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు, రాష్ట్ర మంత్రి కొండా సురేఖ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి పాల్గొన్నారు. ఉపవాస దీక్షలతో ఉన్న ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించారు. అనంతరం మంత్రి సురేఖ మాట్లాడుతూ ఇఫ్తార్ విందులో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రంజాన్ మాస విశిష్టతను కొనియాడారు అన్ని మతాలు చెప్పేది ఒకటేనని మనుషులంతా సోదరా భావంతో ఉండాలని చెప్పారు. ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.



రాష్ట్ర ముఖ్యమంత్రి ముస్లిం సోదరులను అన్ని రంగాల్లో రాణించడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిం చారని, ముఖ్యంగా పలు రంగంలో ప్రతిభ చాటిన యువతి యువకు లకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ముస్లిం మహిళలు అన్ని రంగాల్లో రాణించడానికి ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందని, ప్రభుత్వం కలిపిస్తున్న అవకాశాలను అన్ని వర్గాల ముస్లింలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముస్లింలకు



రంజాన్ పండుగ ఎంతో పవిత్రమైనదని, నెలరోజులపాటు ఉపవాస దీక్షలు చేయడం చెప్పుకోదగ్గ విషయమని మంత్రి కొండా సురేఖ అన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఆర్డీవో సుమ, ప్రజా ప్రతినిధులు, తెలంగాణ రాష్ట్రం హాజ్ కమిటీ చైర్మన్ సయ్యద్ ఖుస్రో పాషా. ముస్లిం మత పెద్దలు, నాయకులు,కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్ నేరాలపై ప్రజలకు అవగాహన

**వేసవి కాలంలో దొంగతనాలపై ప్రజలు తస్మాత్ జాగ్రత్త**

**ముమ్మరంగా పోలీసు పెట్రోలింగ్**

**ఆత్మకూరు ఎస్సై జయన్న**

ఆత్మకూర్ మార్చి 18 (వార్త నిర్భయం)
ఆత్మకూరు మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ తో పాటు ప్రధాన చౌరస్తాలలో దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వివిధ గ్రామాల నుంచి వచ్చే ప్రజలకు ఆత్మకూరు ఎస్సై జయన్న సూచనలు సలహాలు ఇస్తూ చైతన్యం చేశారు. ఈ మధ్యకాలంలో బస్టాండ్ లో ప్రయాణికులు ప్రయాణిస్తున్న సందర్భంగా బస్సు ఎక్కేటప్పుడు బస్సు దిగేటప్పుడు దొంగలు దోపిడీలకు పాల్పడుతున్నారని ప్రయాణికులు ప్రతి ఒక్కరు ప్రయాణించే ముందు మీ విలువైన వస్తువులు సెల్ ఫోన్ తో పాటు ల్యాప్ ట్యాప్ లు ఇక్కడ వస్తువులు విలువైన ఆభరణాలు జాగ్రత్తగా పెట్టుకోవాలని సూచించారు. ఎవరి వస్తువులకు వారే బాధ్యత వహించాలని తొందరపడి బస్సు ఎక్కేటప్పుడు దిగేటప్పుడు ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అంతేకాక సైబర్ క్రైమ్ నేరాలకు ఈ మధ్యకాలం లో అమాయక ప్రజలు బలవుతున్నారని నమ్మించి మోసం చేస్తున్న సైబర్ క్రైమ్ నేరాల పట్ల కూడా జాగ్రత్త వహించాలని మీ యొక్క వివరాలను ఇతరులకు చెప్పకుండా ఉండాలని అనుమానం వస్తే పోలీసులకు సమాచారం అందించాలని ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ నేరాల ద్వారా ప్రజలు నష్టపోతున్న వివరాలను వివరంగా క్లుప్తంగా ప్రజలకు ఎస్ఐ వివరించారు. ముఖ్యంగా ఈ వేసవి కాలంలో దొంగతనాల కాలం వచ్చింది కాబట్టి వేసవికాలంలో దొంగతనాలు దోపిడీలు జరిగే ప్రమాదం ఉందని అందుకోసం ప్రజలు గ్రామీణ ప్రాంతాలలో ఎండ వేడిమికి తట్టుకోలేక ఇంట్లో నిద్రించకుండా ఆరుబయట నిద్రపోవడం వల్ల దొంగలు దొంగతనాలకు పాల్పడే ప్రమాదం ఉందని తమ తమ ఇళ్లకు తాళాలు వేసుకొని విలువైన వస్తువులు ధరించకుండా రాత్రి వేళలో నిద్రించాలని ప్రజలకు సూచించారు. పగలు రాత్రి తేడా లేకుండా దొంగలు ఎండాకాలం లో దొంగతనాలు చేసే అవకాశాలు ఎక్కువ ఉంటా యని ఈ ఎండాకాలంలో దొంగతనాలను నివారించ డానికి గుర్తు తెలియని వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన వివరించారు. ఆత్మకూరు మండలం పరిధిలోని వివిధ గ్రామాలలో ఆత్మకూరు మండల కేంద్రంలో పోలీసులు ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారని ప్రజలు భయభ్రాంతులకు గురికాకుండా




భద్రంగా ఉండాలని సూచించారు. అంతేకాక సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకొని గ్రామాలలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు శాంతి భద్రతలకు సహకరించాలని ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం కాబట్టి గ్రామాలలో ప్రధాన రహదారులలో కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా ప్రజా ప్రతినిధులు ముందుకు రావాలని మీ గ్రామం మీ భవిష్యత్తు అనే నినాదంతో గ్రామాల అభివృద్ధితోపాటు శాంతిభద్రతల్లో విషయంలో గ్రామ ప్రజలు సురక్షితంగా జీవించడానికి అన్ని రాజకీయ పార్టీల నాయకులు పార్టీలకు అతీతంగా సిసి కెమెరాల ఏర్పాటుకు సహకరించాలని సూచించారు.

# పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి..

**మున్సిపాల్టీల పరిధిలో అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి..**

**పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

సంగారెడ్డి మార్చ్ 18 (వార్త నిర్భయ) అమీన్పూర్ సర్కిల్ పరిధిలోని ప్రతి కాలనీలో పారిశుధ్యం, మంచినీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి పెట్టాలని.. ప్రతి రోజు క్షేత్ర స్థాయిలో పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు చేపట్టాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీల పరిధిలో ప్రభుత్వం ప్రత్యేకంగా కేటాయించిన 75 కోట్ల రూపాయలకు సంబంధించిన అభివృద్ధి పనులను ప్రారంభించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. బుధవారం ఉదయం పటాన్చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో ఇంద్రేశం, ఇస్నాపూర్, గడ్డపోతారం, జిన్నారం, గుమ్మడిదల మున్సిపల్ కమిషనర్లు, అమీన్పూర్ డిప్యూటీ కమిషనర్, జలమండలి, ఇంజనీరింగ్ శాఖల అధికారులతో ఎమ్మెల్యే జీఎంఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్




మాట్లాడుతూ.. అమీన్పూర్ సర్కిల్ పరిధిలో గల బీరంగూడ, అమీన్పూర్, రామచంద్రపురం, భారతి నగర్, బొల్లారం వార్డుల పరిధిలో గల ప్రతి కాలనీకి పారిశుధ్య సిబ్బందిని కేటాయించి.. ప్రతిరోజు పర్యవేక్షించాలని కోరారు. సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను సైతం తెలుసుకోవాలని సూచించారు. నూతన కాలనీలకు సరిపడి సిబ్బంది లేకపోతే నూతన సిబ్బందిని నియమించాలని సూచించారు. అతి త్వరలో సి ఎస్ ఆర్ నిధుల ద్వారా పారిశుద్ధ్య వాహనాలను సైతం కేటాయించబోతున్నట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీలకు ప్రభుత్వం ప్రత్యేకంగా 15 కోట్ల రూపాయల చొప్పున నిధులు కేటాయించడం



జరిగిందని.. అతి త్వరలో ఇందుకు సంబంధించిన అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. రాబోయే వేసవికాలం దృష్టిలో ఉంచుకొని అమీన్పూర్ సర్కిల్ పరిధిలో మంచినీటి కొరత లేకుండా చూడాలని జలమండలి అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అమీన్పూర్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, మున్సిపల్ కమిషనర్లు అజయ్ రెడ్డి, తిరుపతి, వెంకట కిషన్, వెంకటరామయ్య, దశరథ్, డి ఈ వెంకట రమణ, జలమండలి డీజీఎం శివ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## భక్తులతో కిక్కిరిసిన కురుమూర్తి కొండలు:






చిన్న చింతకుంట మార్చి 18 ( వార్త నిర్భయం); ఉగాది అమావాస్యను పురస్కరించుకొని బుధవారం ఉమ్మడి జిల్లాల నుంచి భక్తులు తండోపతండలుగా చిన్నచింతకుంట మండల పరిధిలోని అమ్మాపూర్ గ్రామ సమీపంలో సప్తగిరుల మధ్య కాంచన గుహలో స్వయంభుగా వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రతిరూపమైన శ్రీ కురుమూర్తి స్వామి దర్శనాని స్నేహ కంపెనీ ఇన్చార్జి ప్రశాంత్ రెడ్డి స్వామిని దర్శించుకున్నారు. ప్రశాంత్ రెడ్డి ని ఆలయ అర్షకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. స్వామి విశిష్టత గూర్చి అర్చకులను అడిగి తెలుసుకున్నారు. స్వామి దర్శనానికి భక్తులు తండోపతండలుగా కదిలి వచ్చారు. తెల్లవారుజాము మొదలుకొని పుష్కరిణిలో పవిత్ర స్నానం చేసి తడి గుడ్డలతో గోవింద నామస్వరన చేస్తూ క్యూ లైన్ లో నిలిచి వడ్డికాసుల వాడ ఆపదమొక్కులవాడ అని వివిధ పేర్లతో స్మరిస్తూ వివిధ ఆలయాలు దర్శించుకుని అనంతరం స్వామి కొలువుదీరిన కాంచన గృహాల వెలసిన శ్రీ కురుమూర్తి స్వామి ని దర్శించుకొని మొక్కులు చెల్లించుకుని కొండ దిగువ భాగంలో స్వామికి ధూప దీప నైవేద్యములు సమర్పించి మొక్కలు చెల్లించుకుంటున్నారు. వచ్చిన భక్తులకు ఆలయ ఈవో మదినేశ్వర్ రెడ్డి సిబ్బంది వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణలో నిర్వహిస్తున్నారు.

## వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య



వరంగల్. ప్రతినిధి మార్చి 18 (వార్త నిర్భయం) శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది సందర్భంగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు నూతన తెలుగు సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ ఉగాది పండుగ మన తెలుగు సంస్కృతికి ప్రతీకగా నిలిచే రోజు అని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. శ్రీ పరాభవ నామ సంవత్సరంలో ప్రతి ఇంట సుఖశాంతులు, ఐశ్వర్యం, ఆనందం నిండాలని ఆకాంక్షించారు. గత సంవత్సరంలోని అనుభవాలను పాఠాలుగా తీసుకుని, కొత్త సంవత్సరాన్ని ఆశావాదంతో ఆహ్వానించాలని అన్నారు. ఉగాది పచ్చడిలాగే ప్రతి ఒక్కరి జీవితం కూడా షడ్రుచుల సంగమంగా మారాలని, సుఖదుఃఖాలను సమానంగా స్వీకరిస్తూ ముందుకు సాగాలన్నారు. రైతులు, కార్మికులు, యువత, మహిళలు సహా ప్రతి వర్గం అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి మరింత కృషి చేస్తూ, ప్రజల ఆశయాలను నెరవేర్చడానికి ఎల్లప్పుడూ మీతోనే ఉంటానని హామీ ఇచ్చారు.ఈ ఉగాది పండుగ ప్రతి కుటుంబంలో కొత్త ఆశలు, కొత్త అవకాశాలు తీసుకురావాలని, రాష్ట్రం, దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నట్లు వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య తెలిపారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి మాజీ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్.




మల్కాజ్గిరి మార్చి 18 (వార్త నిర్భయం)
విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని గౌతమ్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ అన్నారు.గౌతమ్ నగర్ డివిజన్ లోని న్యూ వెంకటేశ్వర కాలనీ లో గల శాంతినికేతన్ పబ్లిక్ స్కూల్ లో బుధవారం సైన్స్ ఫెర్ కార్యక్రమం ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మాజీ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ పాల్గొని సైన్స్ ఫైర్ కార్యక్రమంను ప్రారంభించారు. ఈ సందర్భంగా పిల్లలు ఏర్పాటు చేసిన సైన్స్ ఫైర్ లో పాల్గొని తిలకించారు. ఈ సందర్భంగా సునీత రాము యాదవ్ మాట్లాడుతూ లో పిల్లలు ఉన్నత స్థాయి లో ఉండాలని, సైన్స్ ఫైర్ వల్ల పిల్లలకు మంచి అవగాహన ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాము యాదవ్, శాంతినికేతన్ స్కూల్ ప్రిన్సిపాల్ గణేష్ చారి, బైరు అనిల్ కుమార్, సూర్య ప్రకాష్, మల్లేష్, రాజా, అశోక్, సరిత, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరికీ తెలుగు సంవత్సరాది ఉగాది శుభాకాంక్షలు. అన్ని రంగాల ప్రజల అశలు చిగురించి.. ప్రతిఇంటా సిరులు పండాలి.



వనపర్తి బ్యూరో మార్చ్ 18 (వార్త నిర్భయం) వనపర్తి నియోజకవర్గం ప్రజలకు ఈ పరాభవ నామ సంవత్సరంలో అన్నీ శుభాలే జరగాలని ఆకాంక్షిస్తూ ప్రజలందరికీ వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. అన్ని రంగాల ప్రజల అశలు చిగురించి.. ప్రతిఇంటా సిరులు పండాలని కోరారు. తెలుగు వారి కొత్త సంవత్సరంలో ప్రజలందరికీ మేలు జరగాలని ఆకాంక్షించారు. ప్రకృతితో మమేకమై.. వ్యవసాయ ఉత్పత్తి సంబంధాలలో పరస్పర సహకారం ప్రేమాభిమానా లతో పాల్గొనే సబ్బండ వర్ణాలకు.. ఉగాది గొప్ప పర్వదినం అని తెలిపారు. షడ్రురుచుల వలె అన్ని రంగాల ప్రజలు కలిసిమెలసి ఐక్యతతో ముందుకు సాగాలని.. ప్రకృతి అనుకూలించి రైతులతో పాటు ఉద్యోగ వ్యాపార అన్నిరంగాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

## మసీదులోని ఇమామ్‌లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మెల్యే తుడిమేఘరెడ్డి ఆదేశాలతో రంజాన్ తోఫా అందచేత




ఏదుల మండలం మార్చి 18( వార్త నిర్భయం )
తేదీ:18 ఏదుల మండల కేంద్రంలోచెన్నారం గ్రామంఏదుల మండల్.పవిత్ర రంజాన్ మాసం సందర్బంగా ఏదుల మండల పరిధిలోని చెన్నారం గ్రామానికి చెందిన ఇమామ్ లకు ఎమ్మెల్యేతూడి మేఘారెడ్డి రంజాన్ తోపాను చెన్నారం గ్రామం లోని ముస్లిం సోదరులకు పంపించగా ఇట్టి తోఫాను చెన్నారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల.చేతుల మీదుగా గ్రామమైనార్టీ సోదరులకు తోఫాను అందజేశారు.అందుకు వారు గతంలో ఎన్నడూ లేని విదంగా తమ సేవలకు గుర్తింపుగా రంజాన్.మాసంలో తోఫా అందించడం.ఆనందంగా ఉందని ఎమ్మెల్యే తూడి మేఘరెడ్డి కృతజ్ఞతలు.తెలియజేశారుఇట్టి కార్యక్రమంలో ఆర్ ఐ వరుణ్ జి పి ఓ బసీర్ ముద్దం శ్రీకాంత్ రెడ్డి బందెల శ్రీనివాస్ రెడ్డి మాజీ ఎంపిటిసి వల్లమ్మ శాంతయ్య కిల్లె బిరయ్య బంకల గిరిబాబు 11వ వార్డు నెంబర్ బంకల రాములు ఎండిమెయిన్. ఎండి. కరీమ్ ఎండిఅనీఫ్ ఆవుల పవన్ బంకల ధనుంజయులు తదితరులు పాల్గొనడం జరిగింది.